

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 27 జూలై 2024



# మడ అడవుల విధ్వంసంపై చట్టపరంగా కఠిన చర్యలు

* మాంగ్రూవ్ సెల్ ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ
* కేంద్ర ప్రభుత్వ సహకారంతో 'మిస్టీ' ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో మడ అడవుల విస్తీర్ణం పెంచుతాం
* గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం 110 ఎకరాల మడ అడవుల్ని తొలగించింది... ఈ అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం
* తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర కీలకం
* మడ అడవుల పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి
* కార్పొరేట్ సంస్థలు మడ అడవుల పరిరక్షణలో భాగస్వాములు కావాలి
* అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: 'తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర వెలకట్టలేనిది. మానవ తప్పిదాలు మడ అడవుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. వీటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మడ అడవులను విధ్వంసం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామ'ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. మడ అడవుల పరిరక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులను నియమించి, రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని రాష్ట్ర అటవీశాఖ కార్యాలయం అరణ్య భవన్ లో అటవీశాఖ ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. మడ అడవుల రక్షణ, విస్తీర్ణం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "పర్యావరణ పరిరక్షణపై నాకు ఉన్న ప్రత్యేకమైన ఆసక్తే అటవీశాఖ ఎంచుకోవడానికి కారణం. పర్యావరణానికి ఎవరు హాని కలిగించినా దానిపై పోరాటం చేస్తూ ఉండేవాడిని. మడ అడవులు జీవ వైవిధ్యానికి ప్రతీకలు. ప్రకృతి సౌందర్యంతో పాటు ఎన్నో రకాల వన్యప్రాణులకు ఆవాసాలుగా ఉంటున్నాయి. మడ అడవులు ప్రకృతి విపత్తుల నుంచి మానవాళికి రక్షణ కవచంగా ఉన్నాయి. మడ అడవులు ఒక కుటుంబంలా కలిసి పెరుగుతాయి. మడ అడవులు ప్రకృతి ప్రసాదిత వరాలు. తుఫానులు, సునామీల నుంచి తీర ప్రాంతాలను కాపాడడం, వాతావరణ మార్పుల నుంచి ఉపశమనం కల్పించడం వంటి అంశాల్లో మడ అడవుల పాత్ర కీలకం. మడ అడవులు జాతుల పరస్పర కదలికల్ని సులభతరం చేస్తాయి. అయితే సగటు మనిషికి మడ అడవుల ఆవశ్యకతపై అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడానికి మడ అడవులు అవసరం. ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి.

*** పారిశ్రామిక వ్యర్థాలతో మడ అడవులకు ముప్పు**

మడ అడవుల నరికివేత, మడ ప్రాంతంలోకి వచ్చి ఆక్వా కల్చర్ చేయడం, పట్టణీకరణ వంటి అంశాలతో మడ అడవులకి ముప్పు పొంచి ఉంది. విధ్వంసానికి పాల్పడితే వాటి పునరుద్ధరణకు శతాబ్దకాలం పడుతుంది. అభివృద్ధి, అక్వా సాగు కావాలంటే మరోచోట చేసుకోవచ్చు. పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్, ఇతర కాలుష్య కారకాలు కూడా మడ అడవులకు తీవ్ర హాని కలిగిస్తున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు మడ అడవుల ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. కొంత మంది కలప కోసం, చేపల వేట కోసం మడ అడవులను నాశనం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మడ అడవులకు చట్టపరమైన రక్షణ అవసరం. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి. మడ అడవులను కాపాడేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి. ఇందుకోసం అనుభవం, ఆసక్తి ఉన్న అధికారులను ఎంపిక చేయాలి. మడ అడవుల విస్తీర్ణం పెంచేందుకు అవసరం అయితే కార్పోరేట్ భాగస్వామ్యం తీసుకోవాలి. సీఎస్ఆర్ ఫండ్స్ సేకరించి మడ అడవుల అభివృద్ధి, రక్షణకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో మడ అడవులు పెంచే విషయంలో ఎమ్మెస్ స్వామినాథన్ ఫౌండేషన్ సహకారం అందిస్తోంది. స్థానికంగా ఉండే ప్రజల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా మడ అడవుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. అవసరం అయితే ఆ ప్రాంతంల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

*** ప్రభుత్వ భూముల్లో మడ ఉంటే అటవీ శాఖ పరిధిలోకి...**

గతంలో కోరింగ మడ అడవుల వ్యవహారం నా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వం 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న మడ అడవులు తొలగించి గృహ నిర్మాణానికి ఇచ్చింది. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే దిశగా ఆలోచన చేస్తాం. ప్రభుత్వ భూముల్లో మడ అడవులు ఉంటే వాటని అటవీ భూములుగా గుర్తించే విధంగా చర్యలు చేపడదాం. అటు ప్రసార మాధ్యమాల ద్వారాను మడ అడవుల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి.

*** అయిదేళ్లలో 700 హెక్టార్లు లక్ష్యం**

ప్రస్తుతం రాష్ట్రంలో 405 చ.కి.మీ. మేర మడ అడవులు ఉన్నాయి. ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో మరో 100 చ.కి.మీ. మేర మడ విస్తరించింది. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'మంగ్రూవ్ ఇనీషియేటివ్ ఫర్ షోర్ లైన్ హాబీటెట్స్ అండ్ టాంజిబుల్ ఇన్కమ్స్ (మిస్టీ)' ద్వారా రాబోయే అయిదేళ్లలో 700 హెక్టార్లలో మడ అడవుల విస్తీర్ణాన్ని పెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాము. 50శాతం కేంద్రం నిధులు ఇస్తుంది. 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాము. మడ అడవుల పరిరక్షణ, అభివృద్ధి, అక్కడి ప్రజల జీవనోపాధుల మెరుగు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకొంటున్నాము" అన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి. అనంతరాము, అటవీశాఖ దళపతి శ్రీ చిరంజీవి చౌదరి, వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ శ్రీ ఎ.కె.నాయక్, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ శరవణన్. ఉన్నతాధికారులు శ్రీమతి శాంతిప్రియా పాండే, శ్రీ రాహుల్ పాండే, శ్రీ సుమన్, శ్రీ ఆర్పీ కజురియా, శ్రీమతి రేవతి, శ్రీ శ్రీనివాస రెడ్డి, శ్రీమతి భరణి, ఎమ్మెస్ స్వామినాథన్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ రామ సుబ్రమణియం తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 జూలై 2024







# ‘కుంకీ’ ఏనుగుల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తా



*** ఏనుగుల వల్ల పంటల ధ్వంసంపై అటవీశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో చర్చించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసాల్లోకి రావడం వల్ల ప్రజల్లో ఆందోళన కలుగుతోందని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అటవీ శాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అరణ్యభవన్ లో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏనుగుల వల్ల రైతులకు వస్తున్న సమస్యలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రస్తావించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల నుంచి రైతులు, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. పొలాల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వచ్చే ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపించేందుకు అటవీ శాఖ దగ్గర కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు తెలిపారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు ఉన్నాయన్నారు. కనీసం అయిదు ఈ తరహా ఏనుగులను కర్ణాటక నుంచి తెచ్చుకోగలిగితే సమస్యను నివారించవచ్చు అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ ‘స్వయంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల గురించి చర్చిస్తాను. వారికి మన సమస్యను వివరిస్తాను. ఆ రాష్ట్రం నుంచి ఆ తరహా ఏనుగులు తీసుకు వచ్చేందుకు కృషి చేద్దాము’ అన్నారు. వన్య ప్రాణులు రాకుండా విద్యుత్ ఫెన్సింగ్ వేసుకొనే విధానాలు విడిచిపెట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అది చట్ట ప్రకారం నేరమని కూడా తెలియచేయాలన్నారు.

## గ్రామ సభలో గళమెత్తిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఆమదాలవలస: సరుబుజ్జిలి మండల పరిధిలోని పురుషోత్తపురం లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన జనసేన పార్టీ మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ గ్రామ అభివృద్ధి అంశాలు ప్రస్తావించారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా సమస్యలుగా ఉన్న మరియు కాలువలు, మంచి నీరు, రోడ్డు మరియు ఉపాధిహామీ తదుపరి అంశాలపై పరిష్కారం దిశగా స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి పనిచేస్తామని తెలిపారు. రాజకీయ నాయకులు ప్రవేయం లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమం జరిగేలా సచివాలయ సిబ్బంది కృషిచేయాలని వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పైడి నరసిహాలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వం నమోదు మన భాద్యత


శతఘ్ని న్యూస్: నెల్లూరు: జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో ఆరో డివిజన్ నాయకుడు కె.వి.ఆర్ ఆధ్వర్యంలో డివిజన్లో జనసేన మద్దతుదారులకు జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసారు. నెల్లూరు సిటీ అబ్జర్వర్ గునుకుల కిషోర్ మరియూ జనసైనికులు భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళల బాధ్యత. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు జెండా పట్టి నడుస్తున్న జన సైనికులను ఏ విధంగా కాపాడుతున్నారో అనేదానికి నిదర్శనం ఈ క్రియాశీలకు సభ్యత్వ నమోదు. కుటుంబ పెద్ద కోల్పోయిన కార్యకర్తలకు జనసేన పార్టీ తరపున ఒక ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం ఎంతో ఆసరాగా నిలుస్తుంది. జనసేన పార్టీ తరపున పనిచేస్తున్న కార్యకర్తలందరూ ఈ కార్యక్రమం గర్వంగా భావించాల్సిన అవసరం ఉంది. క్లిష్టమైన పొత్తును ఏర్పరిచి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు, పోలవరం పూర్తయితే ఎన్నో లక్షల ఎకరాలకి నీరు అందే పరిస్థితి ఉన్నందున 12 వేలకు కోట్ల రూపాయలు కేంద్రం నుంచి విడుదల చేయించడానికి కీలకపాత్ర వహించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించటానికి అదేవిధంగా అన్ని వర్గాలకు న్యాయం చేయడంలో సఫలీకృతులు అవుతారని ప్రజలందరూ నమ్మారు. దానికి అనుగుణంగానే ఆయన అడుగులు పడుతున్నాయి ప్రజలందరూ జనసేన పార్టీ కి క్రియా శీలక సభ్యత్వ నమేదు చేసుకుని మరింత మద్దతు చేకూర్చాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్న కేవీఆర్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా జ్యోతుల



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం, గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రదానోపాధ్యాయురాలు శ్రీమతి ఇ రాజ్యలక్ష్మి, మండల పరిషత్తు ప్రైమరీ స్కూల్-1 ప్రదానోపాధ్యాయులు వి విజయలాజారస్ ఆధ్వర్యంలో గల విద్యార్థులకు ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించిన అవసరమైన కిట్లును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కందా శ్రీనివాసు, ఎంపీపీ ప్రైమరీ స్కూల్-1 పేరెంట్స్ కమిటీ చైర్మన్ బత్తిన అరుణల అధ్యక్షతన జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, గ్రామ ఉపసర్పంచ్ పంపన సూర్యచంద్రరావు ముఖ్య అతిధులుగా హాజరైయి కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. సమావేశం నందు విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన ఎన్.డి.ఏ కూటమిప్రభుత్వం చక్కటి విద్యాను బావి భారతపౌరులైన విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో మంచి విధానాలతో కార్యక్రమాలు రూపొందించి విద్యార్థులకు సకాలంలో కిట్సు ను పంపిణీ చేపట్టడం జరిగిందని, కాబట్టి ప్రతి విద్యార్థిని విద్యార్థి చక్కగా చదువుపై దృష్టి పెట్టి ప్రతిభతో ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని కాబట్టి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సభ్యులు వెలుగుల సతీష్, గొల్లపల్లి గంగ ఈశ్వరుడు, గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 జూలై 2024




## ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని దోచేశారు




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: ఐదేళ్ల వైసీపీ పాలనపై కూటమి ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేత పత్రాల్లో నాటి పాలన అవినీతి, దోపిడీ పెద్ద ఎత్తున తదితర అంశాలు వెలుగులోకి వస్తున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకాలపై ఇప్పటివరకు విద్యుత్తు, అమరావతి, పోలవరం, గనులు, మద్యం, శాంతిభద్రతలపై శ్వేతపత్రాలు విడుదల చేశారని, . ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రాల్లోని అంశాలపై దర్యాప్తు జరిపించాలని కోరారు. దోపిడీకి సహకరించిన అధికారులపై విజిలెన్స్, సీబీఐ, ఈడీలతో దర్యాప్తు జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలి కోరారు. వేల కోట్ల దోపిడిపై విచారణ జరిపించాలి. బటన్ నొక్కుతున్నామంటూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలను మభ్యపెడుతూ వేల కోట్లు దోచుకున్నారని, తథా రాజా అన్న రీతిలో మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు, కిందిస్థాయి అనుచరుల వరకు అన్ని రంగాల్లో దోడిడికి పాల్పడ్డారని బాలాజి మండి పడ్డారు. వైసీపీ పాలనలో దోపిడిని సైతం రాజమార్గం చేశారని పేర్కొన్నారు. పేదవాడి భూమిని భక్షించేలా ఏ పీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెచ్చారని, అసైండ్ భూముల సవరణ చట్టం పేరుతో పేదలకే లబ్ధి.. అంటూ ధర్మ సూక్తులు చెబుతూ వందల ఎకరాలు స్వాహా చేశారని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు, కొనుగోళ్లలో ఎన్నో దారుణాలు జరిగాయని తెలిపారు జగన్ ల్యాండ్, శాండ్, మైనింగ్, లిక్కర్‌లో మొత్తం లూటీచేశారని విమర్శించారు. కొంతమంది పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్య పునాదులైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వ్యవస్థలపై దాడులు చేశారని విమర్శించారు. దాడులు, అత్యాచారాలు, దారుణాలు, అకృత్యాలు జరుగుతున్నా జగన్ పట్టించుకున్న పాపన పోలేదన్నారు. జగన్ పాలన కాలంలో జరిగిన ప్రతి అవినీతిపై విచారణ జరిపించాలని, భవిష్యత్తులోనూ ఏ అధికారి, ఏ ప్రజా ప్రతినిధి ప్రజాధనం లూటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

## నాణ్యమైన పాఠశాల భవనం నిర్మించండి!



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం, వనబంగి గ్రామంలో ప్రాథమిక పాఠశాల తుపాన్ గాలులకు పైకప్పు రేకులు విరిగి శిదిలమయ్యాయి. అసలే పాఠశాల భవనం నాణ్యత అంతంత మాత్రంగా వుండటం, అక్కడ గ్రామంలో సుమారు 30 మంది విద్యార్థులు ప్రాథమిక విద్య వరకు చదువుకుంటున్నారు. పాఠశాల భవనం కోసం గ్రామస్తులు చాలా రోజుల నుంచి అధికారులకు తెలియజేసినా ఫలితం లేదని జనసేన పార్టీ యువ నాయకులు జాగరపు పవన్ కుమార్ కోరారు.

## కార్గిల్ యుద్ధవీరులకు యావత్ భారతదేశం ఋణపడి ఉంటుంది



శతఘ్ని న్యూస్: గుంటూరు: దేశ రక్షణ కోసం పాకిస్తాన్ ఉగ్రమూకలతో పోరాటం చేసి అసువులు బాసిన కార్గిల్ వీర జవానులకు యావత్ భారతదేశం ఋణపడి ఉంటుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కూటమి నేతలు శ్రీనివాసరావుతోటలోని రామనామక్షేత్రం వద్దనున్న భరతమాత విగ్రహానికి పూలమాలలు వేసి వీరసైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలన్న పాకిస్థాన్ కుట్రలను భారత సైనికులు వీరోచితంగా తిప్పికొట్టారన్నారు. ఎత్తైన చియాసిన కొండల్లో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో కాళ్ళు విరిగిపోతున్నా, చేతులు తెగిపోతున్నా లెక్కచేయకుండా భారతదేశం కోసం తుది శ్వాస దాకా పోరాడిన అమర వీరజవానులను ప్రజలెప్పటికీ మరచిపోరన్నారు. పాకిస్థాన్ పై గెలిచిన కారిల్ యుద్ధం దేశం గర్వించదగ్గ విజయమంటూ ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా నాయకురాలు శ్రావణ కుమారి, డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఉప్పుతల సాంబయ్య, కూటమి నేతలు గడ్డం రోశయ్య, నాజర్ వలి, కొలసాని బాలకృష్ణ, ఫణి, కోలా మల్లి, నెల్లూరు శ్రీను, చింతకాయల సాయి, మిద్దె నాగరాజు, స్టూడియో బాలాజీ, కామినేని చంద్ర, నాగార్జున, బాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి


శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: మామిడికుదురు మండలం, గోగన్నమటం, ముత్యాల పాలెం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగంగా గ్రామపెద్దలని, గ్రామశాఖలని, మండల కమిటీ సభ్యులని, క్రియావాలంటీర్స్ ని కలిసి క్రియాశీలక సభ్యత్వాలు నమోదు మరింత పెంచే విధంగా కృషి చెయ్యాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, జిల్లా కార్యదర్శి గుండబత్తుల తాతాజీ, మండల ఏడు గ్రామాల అధ్యక్షులు దొడ్డ జైరామ్, గోగన్నమఠం గ్రామ సర్పంచ్ అల్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భైంసా పట్టణంలో దిగ్విజయంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




శతఘ్ని న్యూస్: భైంసా పట్టణంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా అడుగులు వేస్తుంది. జనసేన పార్టీ అధినేత ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాల మేరకు మీరు మీ కుటుంబ సభ్యులకు తప్పకుండా సభ్యత్వం తిసుకోగలరనీ 500 రూపాయలతో ఈ భీమా వర్తిస్తుంది. కాబట్టి దీని విలువ కష్టం వచ్చినపుడు మాత్రమే తెలుస్తుంది. ఆపద అనేది ఎప్పుడూ ఎవ్వరికీ చెప్పి రాదు కాబట్టి ఒక 500 రూపాయలతో 5 లక్షలకు నీ కుటుంబానికి భరోసా కల్పించే ఏకైక పార్టీ జనసేన అని గుర్తుచేస్తూ పవన్ కళ్యాణ్ గారి అభిమానులు పార్టీ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు తప్పకుండా సభ్యత్వం చేయించుకోగలరని ప్రతి గ్రామంలో, పట్టణంలో వాడ వాడన పండగల సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు, విశాల్, ఆకాశ్, కిరణ్ లు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 జూలై 2024


## ఐదవ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు



శతఘ్ని న్యూస్: విజయవాడ: పేద ప్రజల ఆరోగ్యం పట్ల సంజీవనిగా వ్యవహరించబడే ప్రభుత్వాసుపత్రులు మౌలిక సదుపాయాల కొరత వల్ల పేదల ప్రాణాల పట్ల శాపంగా పరిగణిస్తున్నాయి. కాలం చెల్లిన వైద్య పరికరాలు, ఆధునీకరణకు నోచుకోని భవన సముదాయాలు, పెరుగుతున్న రోగుల అవసరాలకు సరిపడా నిపుణత గల వైద్యులు కొరవడడం, సిబ్బంది, ఔషదాలు కొరత, అపరిశుభ్ర వాతావరణం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలో నియోజకవర్గ ప్రజల తరపున తన గళం వినిపించారు. కుక్క కాటుకు, పాము కాటుకు సరైన మందులు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాజానగరం నియోజకవర్గం ప్రజలు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో న్యూరాలజి, అంకాలజి, కార్డియాలజీ మరియు నెఫ్రాలజీ విభాగాలలో ప్రత్యేక సేవలను అందించే వైద్యులు కొరవడినారని. రోగ నిర్ధారణకు ఉపయోగించే ఎక్స్-రే యంత్రాలు, ఎమ్మార్ఐ, పి.ఈ.టి, సి.టి స్కాన్, డయాలసిస్ మెషిన్స్, వెంటిలేటర్స్, శస్త్రచికిత్సకు ఉపయోగించే ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులు మరియు ల్యాబ్ లకు రిఫెర్ చేయడం వలన పేదలకు మోయలేని ఆర్ధిక భారం పడుతుంది. రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నిషియన్స్ కు సరైన అర్హత లేకపోవడం, కాలానుగునంగా మారుతున్న కొత్త పరికరాలను ఉపయోగించడానికి అవసరమైన శిక్షణ కొరవడడం. తీవ్రమైన విద్యుత్ కోత సమస్యల వలన ఇన్వెర్టర్లు పనిచేయకపోవడం, జనరేటర్ సదుపాయం లేని కారణంగా రోగులు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బంది పడాల్సివస్తుంది. రోగులకు త్రాగడానికి కనీసం మంచినీరు, మరుగుదొడ్లు కూడా అందుబాటులో ఉండటంలేదు. రాజానగరం నియోజకవర్గంలో కొన్ని పీహెచ్ సి భవనాలు శిధిలావస్థలో ఉన్నాయి. రోగ నిర్ధారణ కోసం ఉపయోగించే లాబ్ ఎక్విప్మెంట్ పనితీరు సరిగా లేకపోవడం.. ఆధునిక పరికరాలు అందుబాటులో లేకపోవడం. రాజానగరం నియోజకవర్గంలో ఇప్పుడు ఉన్న పీహెచ్ సి లను సీ హెచ్ సి లుగా మార్చాలని, పీహెచ్ ఎస్ ఐ లలో కీలకమైన ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, ఎంపీహెచ్వోలు, నాలుగో తరగతి ఉద్యోగుల భర్తీని త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా మంత్రి గారిని కోరడం జరిగింది.

## ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగ్రహం!



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత అధికారులతో మాట్లాడి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేటటువంటి కార్యక్రమాలు చేసేవారు అవ్వరైనా వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు. అదేవిదంగా ఇసుక అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారో తెలుసుకుని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఇసుక అక్రమ గురించి ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి మరియు డీపీవో గారితో చర్చించి, అక్రమార్కుల్ని ఉపేక్షించొద్దని కోరటం జరిగింది.

## నరవ గ్రామంలో జనసేన క్రియాశీల సభ్యునికి ఆర్థిక భరోసా!

శతఘ్ని న్యూస్: పెందుర్తి నియోజకవర్గం, నరవ గ్రామం 88 వార్డ్ లో ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న గడ్డ క్రాంతి కుమార్ మరియు వారి కుటుంబానికి 50 వేలు చెక్కు పంపిణీ చేసిన వార్డు అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు దూర దృష్టితో జనసేన పార్టీ సభ్యులందరికీ ప్రమాదంలో జరిగితే ఒక ఆర్థిక భరోసా ఉండాలని ఈ క్రియాశీలక సభ్యత్వ ఇన్సూరెన్స్ పాలసీని ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈనెల 28 వరకు నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది కావున గతంలో సభ్యత్వ నమోదు చేసుకున్నవారు 500 రూపాయలు రుసుము కట్టి రెన్యువల్ చేసుకోవాలని, కొత్తగా చేయదల్చుకున్నవారు స్థానికంగా ఉన్న జనసేన పార్టీ సభ్యులను కలిసి మీయొక్క సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఎప్పట్లాగే ఈ సంవత్సరం కూడా మన ఎమ్మెల్యే రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు మహా యజ్ఞంలో జరుగుతుందని, సహకరించిన వాళ్ళందరికీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లింగం వాసు, గవర శ్రీను, సంతోష్, నాయుడు, పెంటారావు, శ్రీను, రాజు మరియు జన సైనికులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరికీ జనసేన పార్టీ ఆహ్వానం పలుకుతుంది: రెడ్డి అప్పలనాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీలో నూతనంగా జాయిన్ అయ్యే ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ ఆహ్వానం పలుకుతుందని రెడ్డి అప్పలనాయుడు స్పష్టంగా తెలియజేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా జాయిన్ అయ్యే ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నామని, జనసేన పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, ప్రజల సమస్యలు పరిష్కారానికి, ప్రజలు కడుతున్న టాక్స్ లకు సంక్షేమం రూపంలో అందరికీ అందాలనే నినాదంతో జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను అందిపుచ్చుకొని ఎవరైనా సరే జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వాలనుకుంటే ఏలూరు నియోజకవర్గం నుండి వారికి ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఇతర పార్టీల నాయకులు కానీ ఏ పార్టీకి సంబంధం లేని వారు కానీ కావచ్చు. పోరాట తత్వం అనేది వారిలో ఉండాలి.. పదవులు ఎప్పుడు ఉండవు. పదవుల్లో లేనప్పుడు కూడా నిరంతరం పార్టీ పట్ల అంకిత భావంతో పోరాటం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయగలిగే సమర్ధుడైన ప్రతి ఒక్క నాయకుడిని, కార్యకర్తలను, వీరమహిళలను, రిటైర్డ్ ఎంప్లాయిస్ సరే ఉత్సాహం కలిగిన వారు మా పార్టీకి లోకి ఆహ్వానిస్తున్నామన్నారు.. వారికి ఏదైనా వ్యక్తిగతంగా పరిస్థితులు ఉంటే దాన్ని మాత్రమే పార్టీ పరిశీలిస్తుందని, నిజాయితీగా పోరాడగలిగే తత్వం కలిగిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ ఆహ్వానం పలుకుతుందన్నారు. ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా తననీ సంప్రదిస్తే వారితో మాట్లాడి పార్టీలోకి జాయిన్ చేసుకోవడం జరుగుతుందన్నారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జాయిన్ చేసుకుంటామని, పార్టీని బలోపేతం చేయాలనే ఆలోచనతో దాన్ని అనుసరించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. విలువలతో కూడిన నాయకులు,పోరాట పటిమ కలిగిన నాయకులను నూతనంగా జాయిన్ అయ్యే వారికి ఏలూరు నియోజకవర్గం స్వాగతం పలుకుతుందన్నారు.




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 27 జూలై 2024

## జనసేన క్రియాశీలక సభ్యునికి ప్రమాద భీమా చెక్ అందజేత



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం, గుత్తి మండలం, బసినేపల్లి తండా నందు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి గత ఆరు నెలల క్రితం ప్రమాద వసాత్తూ గాయపడటం జరిగినది. ఇది తెలుసుకున్న నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. క్రియాశీలక సభ్యత్వం కలిగిఉన్నందున లక్ష్మణ్ నాయక్ అన్ని విధాలుగా అర్హుడైనందువలన పార్టీ ఆరోగ్య భీమా ద్వారా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అతని కుటుంబానికి అండగా దాదాపు 40 వేల 700 రూపాయలు చెక్కు రూపంలో అతనికి అతని ఇంటికి వెళ్లి జనసేన పార్టీ వారి తరపున అందించడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు ఈరోజు ఒక కార్యకర్త కుటుంబానికి అండగా ఉందని, కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆంధ్ర రాష్ట్ర పునర్ నిర్మాణానికి నిత్యం పాటుపడుతున్న జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు, మండల జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య, చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ అభిమాని నాగప్ప, మండల కార్యదర్శి మిద్దె ఓబులేష్, ఉబిచర్ల హసేన్, ధనుంజయ, కార్తీక్, మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, అఖండ భాష మరియు గుంతకల్ నాయకులు గాజుల రాఘవేంద్ర కసాపురం నంద, సుబ్బయ్య కథల వీధి అంజి, కృష్ణ, పార్ష, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య



శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా అధిష్టానం నియమించే వరకు అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరపల్లెలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ను ప్రకటించేంతవరకు రేషన్ డీలర్లు తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోకూడదని అధికారులను ఆయన కోరారు.

## రక్త కొరతను అరికట్టాలి: మీకై..మేము బృందం



శతఘ్ని న్యూస్: సాలూరు, ఏజెన్సీ ప్రాంతాల్లో రక్త నివారణను అరికట్టాలని జిల్లా కలెక్టర్ ను మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ వారు కోరారు. గర్భిణీ స్త్రీలకు, తల సేమియా, క్యాన్సర్ సమస్యల వారికి రక్తనిధి సేకరణ చేసి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని మీకై.. మేము స్వచ్ఛంద సంస్థ వారు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కు వినతి పత్రం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గ పరిధిలో సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ, మండలాలు ఏజెన్సీ ప్రాంతాలు అని అ ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజన గర్భిణీ స్త్రీలు అలాగే తల సేమియా వంటి వారు ఎక్కువగా ఉన్నారని, అలాంటి వారి కోసం రక్త నిధి సేకరణ ఎక్కువగా చేయవలసిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే క్యాన్సర్ సికిల్ సేమియా అప్పటికప్పుడే స్తంభవించే ప్రమాదాలకు గురైన వ్యక్తులకు రక్తం అవసరం ఉంది అన్నారు. అందుకోసం గాను సాలూరు పట్టణంలో మండల వారీగా రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్త కొరతను తగ్గించే అవకాశం ఉంటుంది. అయితే స్వచ్ఛంద రక్తదాతల సహకారంతో సేకరించిన రక్త నిధిని నిల్వ చేసేందుకు రక్త నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో రక్త కొరతను తగ్గించే ఆలోచనలో ఉన్నామని ఆయా ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలను అక్కడున్న స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వమే నిర్వహించే విధంగా చర్యలు చేపడుతాము అన్నారు. అంతేకాకుండా త్వరలో రక్త నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేస్తాము. ఈ కార్యక్రమంలో మీకై.. మేము స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్, వసంత కుమార్, మరిపి రవి, గౌడు ఈశ్వరరావు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఘోర విషాదం



శతఘ్ని న్యూస్: నెల్లూరులో ఘోర విషాదం. చిన్న కేవిఎన్ఆర్ స్కూలు గోడ కూలి విద్యార్థి మృతి బోరుమంటున్న తల్లిదండ్రులు, విద్యార్థులు. సంఘటన స్థలానికి చేరుకున్న జనసేన పార్టీ జిల్లా నాయకులు కిషోర్ గునుకుల. నాడు నేడు కింద నిలిచిన పనులకు ఫండ్స్ పంపకుండా ఎన్నో స్కూల్ ఇదే విధంగా నిరుపయోగంగా ఉన్నాయి. గంటల వ్యవధిలో అధికార గణం అప్రమత్తమైనప్పటికీ నాడు నేడు కింద పనులు ఆగిన స్కూల్ల వద్ద రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి. మంత్రి నారాయణ గారు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గారు తక్షణమే స్పందించి బాధ్యతలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించారు. వారు స్వయంగా వచ్చి బాధితులకు బాధితులు కుటుంబాలకు అందజేస్తారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని హామీ. ప్రభుత్వం తరపున 5 లక్షల పరిహారం ప్రకటించిన డా. పొంగురు నారాయణ.

## యర్రగొండపాలెంలో దిగ్విజయంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గం: జనసేన పార్టీ అధినేత ఏపీ డిప్యూటి సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగవవిడత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం పుల్లల చెరువు మండల జనసైనికులు చేపట్టారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి పాకనాటి గౌతమ్ రాజు ఆదేశాలమేరకు ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండల కేంద్రం బస్ స్టాండ్ ఆవరణలో మండల కన్వీనర్ కోటూరి అచయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ్యత్వం తీసుకోవడం వలన పలు రకాల లబ్ధి చేకూరనుంది. ఈ సభ్యత్వం నమోదు వలన 5 లక్షల ప్రమాద భీమా వర్తించును. ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగినచో వారికి 5లక్షల భీమా వర్తించును. ప్రమాదం వలన దెబ్బలు తగిలినచో వారికి వైద్య ఖర్చులు 50000 వేలు వరకు వర్తించును. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే పార్టీ పదవులలో ప్రాధాన్యత ఉంటుంది. ఈ కార్యక్రమం ఆదివారం వరకు మాత్రమే ఉంటుంది కావున జనసైనికులు అందరూ కలిసి కట్టుగా క్రియాశీల సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొనాలి అని కోరడం అయినది. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు నాయకులు ఆర్మీ బుజ్జి, స్టూడియో బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.


## ఏకేయూ వి.సి.ని కలిసిన ఐ.సి. ఐ.సి.ఐ. బ్యాంకు ప్రతినిధులు



శతఘ్ని న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి నూతనంగా ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడి, ఇటీవలే భాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని ఒంగోలు నగరంలో ఉన్న ఐ.సి. ఐ.సి.ఐ. బ్యాంకు ప్రతినిధులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఒంగోలు బ్రాంచి చీఫ్ మేనేజర్ కే.రామ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తికి పూల మొక్కను జ్ఞాపికగా అంద జేశారు. ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు ద్వారా ప్రజలకు, ఖాతాదారులకు అందిస్తున్న సేవల గురించి ఆయనకు వివరించారు. తమ బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది పూర్తి స్థాయిలో 24×7 ప్రజలకు నేరుగా గానీ, ఫోన్ ద్వారా కానీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని చీఫ్ మేనేజర్ రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా ఇంతకంటే మెరుగైన సేవలను ఖాతాదారులకు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని, ప్రజల అవసరాలను,ఖాతాదారుల ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు ఉద్యోగులు అహర్నిశలూ కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతులు గడించాలని, సేవా దృక్పథంతో పని చేయాల్సి ఉందని ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు సేల్స్ విభాగం రీజినల్ హెడ్స్ (ఆర్.హెచ్.ఎస్) లిపిక, ముష్రాత్ తోబాటు బ్యాంకు సిబ్బంది నిరీక్షన్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్ జనగళమే మా గళం

శనివారం, 27 జూలై 2024







# ఘనంగా గంట్యాడ మండల జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

శతఘ్ని న్యూస్: గజపతినగరం నియోజకవర్గం, గంట్యాడ మండల లక్కిడం జంక్షన్లో శుక్రవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు సారాధి అప్పలరాజు, మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు హాజరైనారు. అనంతరం జనసేన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిస్వార్థంగా నిబద్ధతతో తన సొంత నిధులతో మండలంలో జనసేనపార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన మండల నాయకులు అందరిని అభినందించారు. ఇదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క జనసైనికుడిని జనసేవకుడిగా తీర్చిదిద్దే క్రమంలో ఆయనను ఆదర్శంగా తీసుకొనే విధంగా అందరిలో స్ఫూర్తిని నింపిన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాడిస ప్రశాంత్, మజ్జి కోటేశ్వరరావు, పిట్ట బాలు, సారికి ముత్యాలరాజు, కొలుసు రమేష్, తమటపు పైడి నాయుడు, అడపా రాంబాబు, గొర్ల గౌరి, పొట్నూరు చంటి మరియు నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత

శతఘ్ని న్యూస్: పూణేలో ఏరోనాటికల్ లో బీటెక్ సెకండియర్ చదువుతున్న ఎం షణ్ముఖ అలాగే బీటెక్ మొదటి సంవత్సరం సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న ఏ. హేమ స్వరూప్ వీరిద్దరికీ గురువారం శివయ్య (శివయ్య ఫ్రూట్స్ హోల్ సేల్ మండి) పదివేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది. అధిక ఫీజులతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో స్కాలర్షిప్ లభించడంతో వారి తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. శివయ్య గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.










## అమర జవాన్లకు జనసేన సెల్యూట్

శతఘ్ని న్యూస్: మదనపల్లె: 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లకు జనసేన తరపున సెల్యూట్ చేస్తూ, నాడు సాధించిన యుద్ధ విజయంలో భారత సైనికుల పోరాటస్ఫూర్తిని గుర్తుచేసుకుంటు మదనపల్లెలో కాగడా ర్యాలీ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి బెంగుళూరు బస్టాండ్ వరకు బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో చేయడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, దారం హరి ప్రసాద్, మదనపల్లె జనసేన నాయకులు కుప్పాల శంకర, రమేష్, వెంకటేష్, అనిల్ మరియు బిజెపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 27 జూలై 2024




## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| S.no | district_name | constituency_name | mobile |
|---|---|---|---|
| 1 | Adilabad | Mancheriala | 9948647667 |
| 2 | Adilabad | Mancheriala | 8106287751 |
| 3 | Adilabad | Nirmal | 8465895583 |
| 4 | Adilabad | Nirmal | 9963969297 |
| 5 | Adilabad | Sirpur | 8008486230 |
| 6 | Adilabad | Sirpur | 8074757957 |
| 7 | Adliabad | Adliabad | 9505535285 |
| 8 | Adliabad | Asifabad (ST) | 9701908346 |
| 9 | Adliabad | Boath (ST) | 7671062157 |
| 10 | Hyderabad | Jubilee Hills | 7382676316 |
| 11 | Hyderabad | Jubilee Hills | 9542633336 |
| 12 | Hyderabad | Jubilee Hills | 9392771778 |
| 13 | Hyderabad | Jubilee Hills | 8121067788 |
| 14 | Hyderabad | Khairatabad | 7396560709 |
| 15 | Hyderabad | Sanathnagar | 6303255399 |
| 16 | Hyderabad | Secunderabad | 8919770716 |
| 17 | Karimnagar | Choppadandi (SC) | 9640145284 |
| 18 | Karimnagar | Choppadandi (SC) | 8790093318 |
| 19 | Karimnagar | Dharmapuri | 8374313597 |
| 20 | Karimnagar | Dharmapuri | 8374313597 |
| 21 | Karimnagar | Husnabad | 8142142717 |
| 22 | Karimnagar | Husnabad | 8179040673 |
| 23 | Karimnagar | Huzurabad | 9502457157 |
| 24 | Karimnagar | Huzurabad | 9704646484 |
| 25 | Karimnagar | Huzurabad | 9966773692 |
| 26 | Karimnagar | Jagtial | 9848140666 |
| 27 | Karimnagar | Jagtial | 7674920811 |
| 28 | Karimnagar | Karimnagar | 7793975796 |
| 29 | Karimnagar | Karimnagar | 9000608666 |
| 30 | Karimnagar | Karimnagar | 9614869999 |
| 31 | Karimnagar | Karimnagar | 7793975796 |
| 32 | Karimnagar | Karimnagar | 9666794444 |
| 33 | Karimnagar | Koratla | 9581955316 |
| 34 | Karimnagar | Manakondur (SC) | 9000616205 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 35 | Karimnagar | Manakondur (SC) | 9491324774 |
| 36 | Karimnagar | Manakondur (SC) | 9177536342 |
| 37 | Karimnagar | Peddapalle | 9059134848 |
| 38 | Karimnagar | Peddapalle | 9676416860 |
| 39 | Karimnagar | Ramagundam | 9849247766 |
| 40 | Karimnagar | Ramagundam | 7337035043 |
| 41 | Karimnagar | Sircilla | 9553077086 |
| 42 | Karimnagar | Vemulawada | 9951254581 |
| 43 | Karimnagar | Vemulawada | 9490825494 |
| 44 | Khammam | Aswaraopeta | 9989558558 |
| 45 | Khammam | Aswaraopeta | 6281944188 |
| 46 | Khammam | Aswaraopeta | 7702926047 |
| 47 | Khammam | Aswaraopeta | 7569129690 |
| 48 | Khammam | Khammam | 9603786716 |
| 49 | Khammam | Khammam | 8008403356 |
| 50 | Khammam | Khammam | 9603429450 |
| 51 | Khammam | Khammam | 9177090402 |
| 52 | Khammam | Kothagudem | 7989687607 |
| 53 | Khammam | Kothagudem | 9121565655 |
| 54 | Khammam | Kothagudem | 9030671417 |
| 55 | Khammam | Kothagudem | 8179826213 |
| 56 | Khammam | Kothagudem | 9000449519 |
| 57 | Khammam | Madhira (SC) | 9989678738 |
| 58 | Khammam | Madhira (SC) | 9177345600 |
| 59 | Khammam | Palair | 8712340456 |
| 60 | Khammam | Pinapaka(ST) | 9949405266 |
| 61 | Khammam | Pinapaka(ST) | 9703499020 |
| 62 | Khammam | Pinapaka(ST) | 9133782240 |
| 63 | Khammam | Sathupalle (SC) | 9398329677 |
| 64 | Khammam | Sathupalle (SC) | 9505464171 |
| 65 | Khammam | Sathupalle (SC) | 7569615143 |
| 66 | Khammam | Sathupalle (SC) | 9951929490 |
| 67 | Khammam | Sathupalle (SC) | 8179555674 |
| 68 | Khammam | Sathupalle (SC) | 9886561534 |
| 69 | Khammam | Wyra (ST) | 9603887620 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 70 | Khammam | Wyra (ST) | 7995229674 |
| 71 | Khammam | Wyra (ST) | 8978436337 |
| 72 | Khammam | Yellandu (ST) | 8500424327 |
| 73 | Khammam | Yellandu (ST) | 9014753017 |
| 74 | Mahabubnagar | Achampet | 9505383327 |
| 75 | Mahabubnagar | Achampet | 7993288693 |
| 76 | Mahabubnagar | Achampet | 9618236338 |
| 77 | Mahabubnagar | Alampur | 8099515161 |
| 78 | Mahabubnagar | Alampur | 9542394758 |
| 79 | Mahabubnagar | Devarkadra | 9121449487 |
| 80 | Mahabubnagar | Devarkadra | 8074500659 |
| 81 | Mahabubnagar | Devarkadra | 8142143409 |
| 82 | Mahabubnagar | Devarkadra | 9603121006 |
| 83 | Mahabubnagar | Gadwal | 9885566410 |
| 84 | Mahabubnagar | Gadwal | 9966515552 |
| 85 | Mahabubnagar | Gadwal | 9885566410 |
| 86 | Mahabubnagar | Jadcherla | 9966411805 |
| 87 | Mahabubnagar | Kalwakurthy | 9701508060 |
| 88 | Mahabubnagar | Kollapur | 7306250078 |
| 89 | Mahabubnagar | Kollapur | 7989227866 |
| 90 | Mahabubnagar | Nagarkurnool | 9160650607 |
| 91 | Mahabubnagar | Narayanpet | 8074005159 |
| 92 | Mahabubnagar | Shadnagar | 9701334149 |
| 93 | Mahabubnagar | Shadnagar | 9912581197 |
| 94 | Mahabubnagar | Wanaparthy | 9640252672 |
| 95 | Mahabubnagar | Wanaparthy | 7893008664 |
| 96 | Mahabubnagar | Wanaparthy | 9553349122 |
| 97 | Mahbubnagar | Mahbubnagar | 9573116094 |
| 98 | Mahbubnagar | Makthal | 9849294197 |
| 99 | Mahbubnagar | Makthal | 7674012501 |
| 100 | Medak | Andole (SC) | 8008600967 |
| 101 | Medak | Medak | 9701682408 |
| 102 | Medak | Narayankhed | 6281869530 |
| 103 | Medak | Narsapur | 8185922772 |
| 104 | Medak | Narsapur | 7286860606 |

## జనసేన పార్టీ - తెలంగాణ రాష్ట్ర విభాగం - క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 105 | Medak | Patancheru | 9848997706 |
| 106 | Medak | Patancheru | 9247145360 |
| 107 | Medak | Patancheru | 9948866002 |
| 108 | Medak | Patancheru | 9666625677 |
| 109 | Medak | Patancheru | 7780174571 |
| 110 | Medak | Patancheru | 9505469598 |
| 111 | Medak | Patancheru | 9550900394 |
| 112 | Medak | Sangareddy | 9676666287 |
| 113 | Nalgonda | Alair | 9618528160 |
| 114 | Nalgonda | Bhongir | 9553776182 |
| 115 | Nalgonda | Bhongir | 9912382823 |
| 116 | Nalgonda | Devarakonda | 9705076362 |
| 117 | Nalgonda | Huzurnagar | 9676585233 |
| 118 | Nalgonda | Huzurnagar | 9652119670 |
| 119 | Nalgonda | Huzurnagar | 8977733909 |
| 120 | Nalgonda | Huzurnagar | 9948232017 |
| 121 | Nalgonda | Huzurnagar | 9703046145 |
| 122 | Nalgonda | Huzurnagar | 9966395355 |
| 123 | Nalgonda | Huzurnagar | 9515836884 |
| 124 | Nalgonda | Huzurnagar | 9849671658 |
| 125 | Nalgonda | Huzurnagar | 7036810070 |
| 126 | Nalgonda | Kodad | 9346108455 |
| 127 | Nalgonda | Kodad | 7013740718 |
| 128 | Nalgonda | Kodad | 8333061345 |
| 129 | Nalgonda | Kodad | 7981785781 |
| 130 | Nalgonda | Kodad | 7780576923 |
| 131 | Nalgonda | Kodad | 9642895557 |
| 132 | Nalgonda | Kodad | 8309955600 |
| 133 | Nalgonda | Miryalaguda | 9676071102 |
| 134 | Nalgonda | Miryalaguda | 9030903101 |
| 135 | Nalgonda | Miryalaguda | 9666728000 |
| 136 | Nalgonda | Miryalaguda | 7893307314 |
| 137 | Nalgonda | Munugode | 9177719738 |
| 138 | Nalgonda | Munugode | 9951666470 |
| 139 | Nalgonda | Munugode | 9848242509 |